

మహిళ దారుణ హత్య
మహిళ దారుణ హత్యకు గురైన ఘటన రాచర్ల మండలం సోమిదేవిపల్లి పంచాయతీ నంగపేటలో జరిగింది.
- 8లో..



అంతర్ జిల్లాల గంజాయి ముఠా అరెస్టు
గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు అంతర్ జిల్లాల ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు.
- 8లో..

వాతావరణం
గరిష్టం/కనిష్టం 34/28
ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

ప్రజలను చైతన్యవంతం చేసేదే కళ

● ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



వీధి నాటకాలను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

ఒంగోలు టౌన్: ప్రజలను చైతన్యవంతం చేసే కళలను, కళాకారులను గుర్తించి వారి ద్వారా ప్రదర్శనలు ఇస్తున్న రంగభూమి కళాకారుల సంఘం కృషిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అభినందించారు. జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం 6వ వార్షికోత్స వాల్లో భాగంగా రెండో రోజు సాయంత్రం వీధి నాటికను ఆయన ప్రారంభించారు. అతి ప్రాచీనమైన కళ ఈ వీధి నాటకం అని, పూర్వం రోజుల్లో లైట్లు, మైకులు లేకుండా ఈ ప్రదర్శనలు జరిగేవని గుర్తుచేశారు. అంతరించిపోతున్న ఇలాంటి కళలను ప్రోత్సహించడం శుభపరిణామమని కొనియాడారు. శ్రీకారం కళా సంస్థ నేటి కళాకారుల పరిస్థితిపై ప్రదర్శించిన నాటిక అలరించింది. నటులు అద్భుతంగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. అనంతరం డూప్ కృష్ణ పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పౌరాణిక నటులు బి.శేషయ్య ఆలపించిన పద్యాలకు మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆదిపూడి శ్యాండిన్య, బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్, సుబ్బయ్య, మాకా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ స్ఫూర్తితో ప్రజాదర్బార్

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ప్రజాదర్బార్‌ను ప్రారంభించి, ప్రజల సమస్యలను పరిష్కరించటమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కేపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్ చేసిన కార్యక్రమాలతో లబ్ధిపొందిన వారు ఎన్నటికీ ఆయన్ను మరచిపోరన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ జయంతి రోజున మార్కాపురం నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ప్రజాదర్బార్ కార్యక్రమం మార్కాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఉదయం 7.30 నుంచి 8.30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. తొలిరోజు వచ్చిన అర్జీలను అధికారులకు పరిష్కారం కోసం పంపుతున్నట్లు చెప్పారు.

రాజగోపురాల పనులను పరిశీలించిన స్థపతి

మార్కాపురం టౌన్: మార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి వారి ఆలయ రాజగోపురాల పనులతో పాటు శ్రీ రంగనాయకస్వామి, గోదాదేవి ఆలయాల పునర్నిర్మాణం కోసం పాత ఆలయాలను తొలగించేందుకు అవసరమైన సూచనలిచ్చేందుకు రాష్ట్ర దేవదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప శనివారం పరిశీలించారు. వేగంగా జరుగుతున్న నాలుగు రాజగోపురాల నిర్మాణం పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయంలో ఉన్న ఉపదేవాలయాల పునర్నిర్మాణం చేసే విషయంలో తగు సూచనలిచ్చారు. ఈనెల 9వ తేదీ ఉదయం 10.44 నిమిషాలకు రంగనాయకస్వామి, గోదాదేవి అమ్మవార్ల విగ్రహాలను బాలాలయంలో ప్రతిష్ఠించి పూజలు చేయనున్నారు. అనంతరం ఆయన ఆలయంలో పూజలు నిర్వహించి చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి మాట్లాడి పలు సూచనలు చేశారు.

ఊరూ..వాడా
రాజన్న స్మరణే..

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి రోజు జిల్లా అంతటా పండగే.. ఊరూ..వాడా.. రాజన్న నామస్మరణే.. కరువు నేలలో జలసిరులు పారించి బీడువారిన భూములకు పచ్చని హారం వేయాలని ఆయన పడిన తపన జిల్లా వాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. జలయజ్ఞం పేరుతో వెలిగొండకు ప్రాణం పోశారు. గుండ్లకమ్మ, రామతీర్థం జలాశయాలను జాతికి అంకితం చేశారు. దీంతో ప్రతి నీటి బొట్టులోనూ ఆయన జ్ఞాపకాలే.. జిల్లా అభివృద్ధిలో ఆయనది చెరగని ముద్ర. ఏ మదిని తట్టినా మాటలకందని అభిమానం కనిపిస్తుంది. శనివారం జిల్లా అంతటా సంబరాలు జరుపుకున్నారు. కేకులు కట్ చేశారు. పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నదాతలను సత్కరించారు.

- జిల్లావ్యాప్తంగా ఘనంగా వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు
- పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ
- కేకులు కట్ చేసి అభిమానం చాటుకున్న కార్యకర్తలు



ఒంగోలు చర్చి సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు: జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ఒంగోలు నగరంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పాల్గొని వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేయడంతోపాటు రైతు విభాగం ఆధ్వర్యంలో పదిమంది ఆదర్శ రైతులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. సంతనూతలపాడు, చీమకుర్తిలో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య ప్రదాతగా ప్రజల హృదయాల్లో నిలిచిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. వైఎస్సార్ లేనిలోటును తీర్చేందుకు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజమైన గ్రామస్వరాజ్యాన్ని తీసుకొచ్చారని, అటువంటి నేతకు అండగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ 2024లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.



ఒంగోలు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మేయర్ గంగాడ సుజాత తదితరులు

★ మార్కాపురం, పొదిలిలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమాల్లో మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంపై అపరిమితమైన ప్రేమ ఉన్న వ్యక్తి వైఎస్సార్ అన్నారు. అందువల్లే వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యతగా తీసుకుని పనులు ప్రారంభించారని, అయితే ఆయన మరణానంతరం ఆ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం కొనసాగిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దానిని శరవేగంగా కొనసాగిస్తుండడంతో ఆయనకు ప్రజల తరఫున కృతజ్ఞతలు ప్రకటించారు.

★ కంభంలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిచెప్పి నిజమైన అభివృద్ధి సాధించాలంటే రేపటి పౌరులకు ఉత్తమ అవకాశాలు కల్పించడం ఒక్కటే మార్గమని భావించి ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలోనే 108 వచ్చిందని, అది ఎటువంటి విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చిందనేది ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. నేడు వైఎస్సార్ ఆశయ సాధనలో భాగంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా విద్య, వైద్యంతోపాటు రైతు సమస్యలకు పెద్ద పీట వేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.

★ కనిగిరిలో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు తొమ్మిదేళ్ల పాలనలో సామాజిక పెన్షన్ పొందడం ఎంత కష్టంగా ఉండేదో నాటి వృద్ధులను అడిగితే తెలుస్తుందన్నారు. కానీ వైఎస్సార్ ముఖ్యమంత్రి అయ్యాక భారీగా సామాజిక పెన్షన్లు ఇచ్చి వృద్ధులు భారం కాదని, వారి అనుభవం కుటుంబానికి ఎంతో అవసరం అని స్పష్టం చేశారన్నారు. అటువంటి మహానేతను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి వృద్ధులకు వస్త్రదానం చేశారు.

★ జరుగుమల్లిలో కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో పేదలకు పెద్ద ఎత్తున పట్టాలు పంపిణీ జరిగితే నేడు ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున పేద ప్రజానీకానికి పట్టాలు పంపిణీచేసి పేదల కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచారన్నారు.

★ దర్శిలో ఎమ్మెల్యే సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్, యర్రగొండపాలెం నియోజకవర్గంలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారన్నారు.



చీమకుర్తి ఎన్ఎస్‌పీ కాలనీలో అన్నదానం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

జనం గుండెచప్పుడు

- రైతులకు అన్నీ తానై ఆనందం నింపిన వైఎస్సార్
- జలయజ్ఞం ద్వారా లక్షలాది ఎకరాలు సాగులోకి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్
- ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి



వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఆధ్వర్యంలో రైతులను సన్మానిస్తున్న ఎంపీ మాగుంట

ఒంగోలు: వైఎస్సార్..ఈ పేరు విన్నా..ఆయన్ను తలుచుకున్నా తెలుగువాని గుండె పులకించిపోతుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. రైతు విభాగం ఆధ్వర్యంలో పదిమంది ఆదర్శ రైతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం అంటేనే దండుగగా భావించి కాడి దించేసిన రైతన్నలకు నేనున్నానంటూ ధైర్యం ఇవ్వడంతో పాటు రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ అందించారన్నారు. జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి లక్షల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చిన విషయాన్ని ఎవరూ మరువలేరన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి త్వరలోనే జాతికి అంకితం చేసేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారన్నారు. మూడేళ్ల కిందట పొగాకు గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంటనే రూ.100 కోట్లు కేటాయించి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి రైతులకు అండగా నిలిచారన్నారు. వ్యాపారుల గుత్తాధిపత్యాన్ని ఛేదించి రైతులకు మంచి ధర తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాజాగా పొగాకు రైతులు పండించిన అధిక పంటకు విధించే 5 శాతం పరిహారాన్ని రద్దుచేయించడంలోనూ ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒంగోలు, కందుకూరు ప్రాంత ప్రజలు నేడు తాగే ప్రతి నీటిచుక్కలోనూ వైఎస్సారే కనిపిస్తారన్నారు. రామతీర్థం రిజర్వాయరుకు శంకుస్థాపన చేయడంతోపాటు పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత ప్రాతిపదికన నీరు అందించిన ఘనత వైఎస్సార్‌దే అన్నారు. మరో వైపు గుండ్లకమ్మ ప్రాజెక్టును కూడా జాతికి అంకితం చేశారని, తద్వారా సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. ఇక ఒక చేత్తో ఆరోగ్యశ్రీ కార్డు, మరో చేత్తో గుండె పట్టుకుని ఆస్పత్రికి వెళ్లిన వారికి ఉచితంగా ఖరీదైన వైద్యం అందిందన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో అప్పుల పాలైన రైతాంగం ఆత్మహత్యలే దిక్కుగా మారిన సమయంలో వారికి పెద్ద దిక్కుగా నిలిచి రుణ మాఫీ చేసి దేశ చరిత్రలోనే రైతు బాంధవునిగా పేరు తెచ్చుకున్నారన్నారు. నాడు ఆయన ఆశయస్ఫూర్తిగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి 24 వేల మందికి ఒంగోలులో నివేశన స్థలాలు పంపిణీ చేయించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగరాజు మీనాకుమారి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రీజినల్ కోఆర్డినేటర్, పొగాకు బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు తమ్మినేని మాధవి, బీసీ సెల్ జిల్లా, నగర అధ్యక్షులు గోలి తిరుపతిరావు, సుతారం శ్రీనివాసులు, మేదర, చాత్తాడ శ్రీవైష్ణవ కార్పొరేషన్ చైర్మన్లు కేతా లలిత నాంచారమ్మ, టి.మనోజ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, జగనన్న ఫౌండేషన్ అధ్యక్షుడు వారా వీర్రాజు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్, ఒంగోలు ఎంపీపీ పల్లప్రోలు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, హజ్ కమిటీ డైరెక్టర్ ఎస్ఎం బాషా, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా, నగర అధ్యక్షుడు సయ్యద్ జలీల్, షేక్ మీరావలి, గోవర్ధన్‌రెడ్డి, సూర్యబలిజ, కృష్ణ బలిజ, రజక కార్పొరేషన్ డైరెక్టర్లు దాసరి కరుణాకర్, తిర్లిక శ్రీనివాసులు, మారెళ్ల శ్రీదేవి శ్రీనివాస్, వైఎస్సార్ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలాం, వైఎస్సార్‌సీపీ ఒంగోలు మండల అధ్యక్షుడు రాయపాటి అంకయ్య, ఆంజనేయరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం

- వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం
- వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం జమ
- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలుగా అండగా నిలుస్తోందని జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు అన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకంలో భాగంగా 2022 ఖరీఫ్ పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు స్పందన భవనంలో జిల్లా స్థాయి కార్యక్రమం శనివారం నిర్వహించారు. జేసీతో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఒడా చైర్‌పర్సన్ శింగరాజు మీనాకుమారి, నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు భరోసా, సున్నావడ్డీ, యంత్రసేవా, ఆర్‌బీకే ఏర్పాటు, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ, సూక్ష్మ సేద్యం, పండ్లతోట అభివృద్ధి, విత్తన సబ్సిడీ తదితర 16 రకాల సేవలను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పంట బీమా చెల్లిస్తోందన్నారు. ఈ విధంగా జిల్లాలో దిగుబడి ఆధారిత పంటల బీమా ద్వారా 56,574 మంది రైతులకు రూ.172.22 కోట్లు, వాతావరణ ఆధారిత పంటల బీమా ద్వారా 16,777 మంది రైతులకు రూ.8.802 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు విభాగాల్లో కలిపి జిల్లాలో 73,351 మంది రైతులకు రూ.181.02 కోట్లు ప్రయోజనం కలుగుతోందన్నారు. దిగుబడి తగ్గడంతో ఇంత పెద్ద మొత్తంలో బీమా పరిహారం పొందడం ద్వారా రాష్ట్రంలో జిల్లా నాల్గో స్థానంలో నిలిచిందని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి కాబట్టి రైతులంతా తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతులకు చేదోడుగా ఉంటూ వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులకు మరింత మేలు చేకూర్చేలా యంత్ర పరికరాలను గ్రూపులుగా కాకుండా వ్యక్తిగతంగా అందివ్వాలని ఇటీవల వ్యవసాయ మంత్రి వద్ద జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి ఇస్తున్న సాయంతో అప్పుల బారిన పడకుండా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబం మొత్తం సంతోషంగా ఉన్నామని కొండపికి చెందిన రైతు వేముల వెంకట ప్రసాద్ అన్నారు. అన్నదాతలు తరఫున సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. అనంతరం వేముల ప్రసాద్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఏపీఎంఐపీ పీడీ రమణ ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదల కార్యక్రమంలో రైతులకు చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జేసీ కె.శ్రీనివాసులు, మేయర్ గంగాడ సుజాత



చీమకుర్తిలో వైఎస్సార్‌కు నివాళులర్పించి కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నాయకులు



ఒంగోలు చర్చిసెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మేయర్, నాయకులు



ఒంగోలులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, నాయకులు



ఒంగోలులో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ మీనాకుమారి, నాయకులు



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

అపర భగీరథుడికి ఆత్మీయ నివాళి

మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి జిల్లావ్యాప్తంగా ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఆయన జయంతి సందర్భంగా వాడవాడలా వేడుకలు నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కటింగ్‌లు, అన్నదానాలు, భారీగా సేవా కార్యక్రమాలు చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌ను స్మరించుకున్నారు. ఆయన సేవలను కొనియాడారు.



సింగరాయకొండలో కేక్ కట్ చేసి తినిపిస్తున్న వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



మార్కాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, నాయకులు



కనిగిరిలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



కంభంలో కేక్ కట్ చేస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మహిళ దారుణ హత్య



సంఘటన స్థలంలో సువర్ణ మృతదేహం, ఇన్‌సెట్లో సువర్ణ (ఫైల్)



హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మార్కాపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డి

- రాచర్ల మండలం సంగపేటలో ఘటన

రాచర్ల: మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన రాచర్ల మండలంలోని సోమిదేవిపల్లె పంచాయతీ పరిధిలో గల సంగపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నందం సువర్ణ (38)కు రాచర్ల మండలంలోనే ఆకవీడు గ్రామానికి చెందిన నందం అంకయ్యతో 2009 సంవత్సరంలో వివాహం జరిగింది. 2012లో అంకయ్య కామెర్లవ్యాధితో మృతి చెందాడు. భర్త చనిపోవడంతో అత్తగారి ఊరైన ఆకవీడు గ్రామం వదిలి అమ్మగారి ఊరైన సంగపేట గ్రామానికి వచ్చి సువర్ణ నివాసం ఉంటోంది. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటి నుంచి బయటకి వెళ్లి ఆదేరోజు రాత్రి వరకూ తిరిగి రాక పోవడంతో సువర్ణ తండ్రి బాలయ్య, మరి కొంతమంది చుట్టుపక్కల గాలించినా ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం గ్రామంలోని వ్యవసాయ పొలాలు, రైల్వేట్రాక్ వెంట గాలించగా రైల్వేట్రాక్ పక్కనే ఉన్న ముళ్లపొదలో సువర్ణ మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించగా, స్థానిక ఎస్సై జి.కృష్ణపావని సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మార్కాపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, గిద్దలూరు సీఐ పి.దేవప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన పిక్కిలి రంగస్వామితో సువర్ణ సన్నిహితంగా ఉంటుందని, అతను కూడా కనిపించకపోవడంతో అతనే హత్య చేసి ఉంటాడనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. క్లూస్ టీమ్ ద్వారా మరింత సమాచారాన్ని సేకరించామని, త్వరలో నిందితుడిని పట్టుకుంటామని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై జి.కృష్ణపావని తెలిపారు.

అంతర్ జిల్లాల గంజాయి ముఠా అరెస్టు



గంజాయిని పరిశీలిస్తున్న ఎస్పీ మలికాగర్గ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మలికాగర్గ్

- ఏడుగురు నిందితులు అరెస్టు
- మరికొందరి కోసం గాలింపు
- 21 కేజీల గంజాయి స్వాధీనం

ఒంగోలు టౌన్: జిల్లాలోని చీమకుర్తి పోలీసుస్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు అంతర్ జిల్లాల ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మలికాగర్గ్ వివరాలు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వంటిపీధుల గ్రామానికి చెందిన వంతల వెంకటరావు ఆర్థిక సమస్యల నుంచి బయట పడేందుకు అడ్డదారిలో గంజాయి విక్రయాలు ప్రారంభించాడు. ఒరిస్సా నుంచి తీసుకువచ్చిన గంజాయిని ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విక్రయించసాగాడు. అతడితో పాటు బాపట్ల జిల్లాకు చెందిన బండారు శేఖర్, ప్రకాశం జిల్లాకు చెందిన బింగి యోహాను, గుర్నాథం దుర్గా, పాలపర్తి ప్రభుదాసు, కట్టా కోటయ్య, నాగులూరి కమలమ్మలతో కలిసి గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎస్పీ మలికాగర్గ్ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, చీమకుర్తి ఎస్సై జి.రామిరెడ్డి, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. శనివారం తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు మర్రిచెట్లపాలెం సమీపంలో నిందితులను అరెస్టు చేశారు. మర్రిచెట్లపాలెం గ్రామ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద ఉన్న ముళ్లపొదల వద్ద సుమారు రూ.2 లక్షల విలువైన 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ అభినందించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 9121102266 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి పాల్గొన్నారు.

గంజాయిపై ఉక్కుపాదం

గంజాయి రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపినట్లు ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2021లో ప్రారంభించిన ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను వివరించారు. 2021–22లో 7,552 ఎకరాల్లో గంజాయి పంటను నాశనం చేయగా, 2022–23లో ఇప్పటి వరకు 1,029 ఎకరాల్లో నాశనం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 239 మంది నేరస్తులపై పీడీ యాక్ట్ చట్టాన్ని ప్రయోగించేందుకు గుర్తించగా, వారిలో 133 మందిపై ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. 62 మందిని పీడీ యాక్టు కింద జైలుకు పంపినట్లు వెల్లడించారు. జిల్లాలో ఇద్దరిని పీడీ యాక్టుపై జైలుకు పంపించిన విషయాన్ని ఎస్పీ ప్రస్తావించారు. గంజాయి నేరస్తుల పాత రికార్డులు తీసి వారి కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నట్లు చెప్పారు. గంజాయి విక్రయాలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, ఇక నుంచి గంజాయి కేసుల్లో మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు స్పష్టం చేశారు. గంజాయి వినియోగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు



వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జేసీ శ్రీనివాసులు

- వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- రూ.1.70 కోట్ల పంటల బీమా చెక్కులు అందజేత

చీమకుర్తి: రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయమని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. రూ.1.06 కోట్లతో సంతనూతలపాడు ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను వైఎస్సార్ జయంతి సందర్భంగా జేసీ శ్రీనివాసులుతో కలిసి శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పంటల సాగులో వినియోగించే విత్తనాలు, పురుగుమందుల నాణ్యతను తెలుసుకునేందుకు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ దోహదపడుతుందని తెలిపారు. అనంతరం సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని రైతులకు పంటల బీమా ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.70 కోట్ల చెక్కులను రైతులకు పంపిణీ చేశారు. నాణ్యమైన కందులకు సంబంధించిన మినీ కిట్లను రైతులకు ఉచితంగా అందించారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, డీడీఏ ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్లు దుంపా యలమందారెడ్డి, బీ శివరామయ్య, అలీ సాహెబ్, ఏడీఏ రమేష్‌బాబు, నాలుగు మండలాల వ్యవసాయాధికారులు, సర్పంచ్‌లు, వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కోర్టు సిబ్బంది కీలక పాత్ర పోషించాలి

- అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు



ఏఎస్పీ అడ్మిన్ నాగేశ్వరరావు

ఒంగోలు టౌన్: నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు సిబ్బంది పాత్ర చాలా కీలకమైనదని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు అన్నారు. ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాలతో స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుస్టేషన్ల కోర్టు సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. కోర్టు కేసుల ట్రయల్ వివిధ దశల్లో ఎదురవుతున్న సమస్యలడిగి తెలుసుకున్నారు. కేసుల ట్రయల్ సమయంలో కోర్టు సిబ్బంది గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతాన్ని పెంచాలన్నారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసిన వెంటనే పీఆర్సీ నంబర్ తీసుకోవాలన్నారు. సకాలంలో సమన్లు అందజేయాలన్నారు. సాక్షులు కోర్టులో సాక్ష్యం చెప్పేలా మోటివేట్ చేయాలన్నారు. సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక, వైద్య ఆధారాలను సేకరించి వాటిని కోర్టుకు సమర్పించాలని సూచించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సత్సంబంధాలు కొనసాగించి ఆయా కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా శ్రమించాలన్నారు. వారంట్లు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, కేసు ట్రయల్స్ జరుగుతున్నప్పుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు స్వీకరించాలని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు, న్యాయస్థానాలకు మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ కోర్టు సిబ్బంది అంకితభావంతో శిక్షల శాతాన్ని పెంచాలని చెప్పారు. అప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని, నేర రహిత సమాజ స్థాపన సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో డీసీఆర్బీ సీఐ ధర్మేంద్రబాబు, ఎస్సైలు కమలాకర్, శ్రీనివాసరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పట్టాలు సృష్టించిన వ్యక్తి అరెస్ట్

కనిగిరి రూరల్: దొంగ స్టాంప్‌లు, నకిలీ డీకే పట్టాలు, పాస్ పుస్తకాలు తయారు చేసి ప్రజలను మోసం చేసిన కేసులో లింగసముద్రం మండలం వెంగళాయపల్లికి చెందిన జగన్నాథ సురేష్‌ను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక ఎస్సై దాసరి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. జగన్నాథ సురేష్ తనకు తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తెలుసంటూ మండలంలోని కొందరు వ్యక్తులకు దొంగ స్టాంప్‌లు, ఫోర్జరీ సంతకాలతో నకిలీ డీకే ఇళ్ల పట్టాలు, నకిలీ పాస్ పుస్తకాలు ఇచ్చి వారి దగ్గర రూ.లక్షల్లో డబ్బు తీసుకుని మోసం చేశాడు. కనిగిరితో పాటు పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు సురేష్ చేతిలో మోసపోయారు. దీంతో బాధితుడు ఎం.వెంకటరెడ్డి, మరికొందరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై కేసు నమోదు చేశారు. శనివారం మధ్యాహ్నం పట్టణంలోని అర్బన్ కాలనీ సమీపంలో జగన్నాథ సురేష్‌ను పట్టుకుని నకిలీ స్టాంప్‌లు, నకిలీ పాస్‌బుక్‌లు, తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

కంభం: మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కంభం మండలంలోని పెద్దనల్ల కాలువ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు కథనం మేరకు.. గ్రామానికి చెందిన చేగిరెడ్డి కాశయ్య (51) మద్యానికి బానిసై అప్పులు చేస్తున్నాడు. పద్ధతి మార్చుకోవాలని భార్య ఎంత నచ్చజెప్పినా వినకుండా గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో భర్తతో గొడవపడిన భార్య.. ఈ నెల 5వ తేదీ గుంటూరులోని బంధువుల వద్దకు వెళ్లిపోయింది. శనివారం ఉదయం నల్ల కాలువలోని ఇంట్లో దుర్వాసన వస్తుండటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. తలుపు తెరిచి చూడగా, కాశయ్య ఉరివేసుకుని మృతి చెంది ఉన్నాడు. మూడు రోజుల క్రితం ఉరివేసుకుని ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.